## ప్రజలకు సేవ చేయడానికే పోటీ చేస్తున్నా: సత్యలక్ష్మి సోమన్న



**డైనమిక్ న్యూస్, సూర్యాపేట** సూర్యాపేట పట్టణం 45వ వార్డు నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నరేంద్రుణి సత్యలక్ష్మి సోమన్న పోటీ చేస్తున్నారు. కుర్చీ గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. కౌన్సిలర్‌గా గెలిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు హెల్త్ క్యాంపులు నిర్వహించడం, ఇంటి నిర్మాణ సమస్యల పరిష్కారం, ఆడపిల్లల చదువు, వివాహానికి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. తమకు అవకాశం ఇవ్వాలని వార్డు ప్రజలను కోరారు.

## 42వ వార్డు కౌన్సిలర్‌గా మరోసారి అవకాశం ఇవ్వాలి నాగార్జున



**డైనమిక్ న్యూస్, సూర్యాపేట** సూర్యాపేట పట్టణం 42వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి అంగిరేకుల నాగార్జున భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా కౌన్సిలర్‌గా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, వార్డులో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతులు అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సహకారంతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం జరిగిందన్నారు. మరోసారి కౌన్సిలర్‌గా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పలువురు వార్డు నాయకులు పాల్గొన్నారు.

## 60 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సువర్ణ సమ్మేళనం



**డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్** 1963-64 హెచ్ఎస్‌సీ హుజూర్‌నగర్ జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సువర్ణ సమ్మేళనం బుధవారం కోట లక్ష్మీనరసింహారావు తోటలో ఘనంగా జరిగింది. అమెరికాలో స్థిరపడి విశేష విజయాలు సాధించి స్వదేశానికి వచ్చిన కన్నెగుండ్ల రామ్ నరసయ్యను ఈ సందర్భంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఒకరికి ఒకరు ఆప్యాయంగా పలకరించుకుని జ్ఞాపిక ఫోటోలు తీసుకుని ఆనందంగా వేడుక జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని వెంకటేశ్వర్లు, వేముల వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, ఎంబి దేవదానం, డేవిడ్ రాజ, అలుగుబెల్లి లక్ష్మారెడ్డి, అలుగుబెల్లి కృష్ణారెడ్డి, కోట సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌కోదాడ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ దృష్టి

**డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్** రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో హుజూర్‌నగర్, కోదాడ మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం



స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో అభ్యర్థులతో సమావేశమై, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, విభేదాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**పాలకవీడు,డైనమిక్ న్యూస్** పాలకవీడు మండలం రాఘవాపురం గ్రామంలో బచ్చలకూరి శంబయ్య జ్ఞాపకార్థ సభలో మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ.24,000 ఆర్థిక సహాయం అందించారు.



అంతేకాక మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ రూ.5,000, మలమంటి సత్యనారాయణ రూ.5,000 దహన సంస్కారాల నిమిత్తం అందించడంతో మొత్తం రూ.34,000 సహాయం అందింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, సర్పంచ్ మూడు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ బుడిగ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు అమ్ముకోవద్దని పిలుపు




**సూర్యాపేట స్టాఫ్ రిపోర్టర్, డైనమిక్** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో "ఓటు అమ్ముకోవద్దు" అంటూ వివిధ ప్రజాసంఘాల నాయకులు వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, రాష్ట్ర నాయకులు బాష్పంగు సునీల్, ఏనుగ సంతోష్ రెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు.నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసే ధనస్వామ్య రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని, నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే నాయకులను గెలిపించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో మద్యం, డబ్బులకు ఓటు అమ్ముకోకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జును, గుండు వెంకన్న, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు మాదగాని రామ్మూర్తి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**మోతే, డైనమిక్ న్యూస్** మోతే మండలం తుమ్మగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు మాదగాని రామ్మూర్తి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మోతే మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటికుంట అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: తన్వీర్ హుస్సేన్



**డైనమిక్ న్యూస్,సూర్యాపేట** కోమటికుంట అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకొచ్చి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని సూర్యాపేట రెండో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తన్వీర్ హుస్సేన్ తెలిపారు. కోమటికుంటలో ఇంటింటి ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గెలుపొందితే రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పానగల్‌లో బీఆర్ఎస్ ప్రచారం రేవంత్‌పై జగదీష్‌రెడ్డి విమర్శలు

**నల్లగొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** పానగల్‌లో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డి డివర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఈసీ స్పందించాలని కోరారు. రైతు బంధు రైతుల హక్కు అని, ఎన్నికల సమయంలో మోసపు హామీలు ఇస్తున్నారని విమర్శించారు. కంచర్ల మాట్లాడుతూ పానగల్ అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి రహదారులు, హైవే పూర్తి చేశామని తెలిపారు. అభివృద్ధి పనుల నిధులు మళ్లించారని ఆరోపిస్తూ, సూర మహేష్, పెరిక యాదయ్య, మల్లిశ్వరి అశోక్‌లను కారు గుర్తుపై గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి టేబుల్స్ విరాళం

**ఏపి, కృష్ణ జిల్లా, డైనమిక్ న్యూస్** జగ్గయ్యపేట పట్టణంలోని కృష్ణవేణి వికాస్ మహిళ వృద్ధాశ్రమానికి రూ.6,000 విలువగల స్టీల్ డైనింగ్ టేబుల్స్‌ను మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వైశరత్న చారు, గుండ్ల వెంకటలక్ష్మి నారాయణ, కొండ కజిన్ బ్రదర్ అందజేశారు. శుభసందర్భాల్లో




వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు చేయాలని కొండ కోరారు. ఈ కార్యక్రమంలో మహంకాళి అనిల్ కుమార్, రేవూరి శ్రీనివాసరావు, నోముల సుదర్శన్, ధార రమేష్ పాల్గొన్నారు.

## కారంపూడి ఎంపీపీగా టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవ ఎన్నిక

**కారంపూడి, డైనమిక్ న్యూస్** కారంపూడి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఎంపీపీ ఎన్నికల్లో టీడీపీకి చెందిన వేపకంపల్లి ఎంపీటీసీ సభ్యులు బొల్లినేడి కనకదుర్గశ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎంపీపీగా ఎన్నికయ్యారు. ఇతర నామినేషన్లు లేకపోవడంతో ఎన్నికల అధికారి నవీన్ కుమార్



అధికారికంగా ప్రకటించి ఎన్నిక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు నూతన ఎంపీపీని అభినందించారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ వీసీ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జల్ శక్తిజన్ భాగిదారి కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ, భూగర్భ జల రీచార్జ్, చెరువుల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ డీఆర్డీఏ పీడీ శిరీష, తుంగతుర్తి ఎంపీడీవో శేష్‌కుమార్, డీఆర్డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులకు అవగాహన సదస్సు



**నేరేడుచర్ల, డైనమిక్ న్యూస్** నేరేడుచర్ల మున్సిపాలిటీలో జరుగనున్న 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. 15 వార్డులకు చెందిన 54 మంది అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, ప్రచార విధానం, ఖర్చుల పరిమితులు, ఖాతాల నిర్వహణపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. నాగరాజు, తహసీల్దార్ సైదులు, ఎస్ఐ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలని అధికారులు సూచించారు.

## ఎస్సి స్టడీ సర్కిల్స్ ఫౌండేషన్ కోర్సు దరఖాస్తుల గడువు ఫిబ్రవరి 22 వరకు పొడిగింపు

**నల్లగొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** నల్లగొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి బి.శశికళ తెలిపిన ప్రకారం, తెలంగాణ రాష్ట్ర ఎస్సి స్టడీ సర్కిల్స్ లో 5 నెలల ఉచిత రెసిడెన్షియల్ ఫౌండేషన్ కోర్సు (రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, బ్యాంకింగ్, ఆర్ఆర్‌బి, ఎస్ఎస్‌సి పోటీ పరీక్షలు) కోసం దరఖాస్తుల గడువును ఫిబ్రవరి 22, 2026 వరకు పొడిగించారు.ఎస్సి, ఎస్టి, బిసి (బిసి-ఇ), పిడబ్ల్యుడి, మైనారిటీ వర్గాలకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులు, వార్షిక కుటుంబ ఆదాయం రూ.3 లక్షల లోపు ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఫ్ట్రజూ:7/ఠర్బుఎఎఖతీఎశ్రీవ.ఎశీ.ఱఅ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.ప్రవేశాలు పోటీ పరీక్ష ద్వారా మెరిట్ ఆధారంగా జరుగుతాయి. హాల్ టికెట్లు ఫిబ్రవరి 25 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష మార్చి 1న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నల్లగొండ నాగార్జున డిగ్రీ కళాశాలలో నిర్వహించబడుతుంది.ఇతర వివరాలకు : 9396621492.

## శ్రీ వెంకటేశ్వర విద్యానిలయం 33వ వార్షికోత్సవం




**మోతే, డైనమిక్ న్యూస్** మోతే మండలం మామిళ్ళగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యానిలయం 33వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధిపతి ఎండి జానిమియా మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యతో పాటు గురుకుల, నవోదయ, సైనిక్ పాఠశాలల కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయుడిగా తెలుగు ఉపాధ్యాయుడు ద్రా లక్ష్మయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల పీఎస్‌పై జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**నేరేడు చర్ల, డైనమిక్ న్యూస్** నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ నరసింహ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, రికార్డుల భద్రత, పోలీస్ పనితీరును పరిశీలించిన ఆయన,




మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.పోలీస్ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, 'ఇంటి వద్ద నుండే ఎఫ్ఐఆర్' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలు, పరిసరాల్లో ముందస్తు పరిశీలన చేసి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, గతంలో సమస్యలు సృష్టించిన వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఈ తనిఖీలో ఎస్పీ వెంట ఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

